# ఆంధ్రుల-సాంఘిక-సాంస్కృతిక చరిత్ర

1. తొలి తెలుగు శాసనం ఎవరి కాలంలో వేశారు? (1995, గ్రూప్-1)
జ. **రేనాటి చోళులు**
2. ఆంధ్రప్రదేశ్‌లో అతి ప్రాచీన 'శివలింగం' ఎక్కడుంది? (1995, గ్రూప్-1)
జ. **గుడిమల్లం**
3. 'నాగముచులిందుడు' ఏ మతానికి చెందినవాడు? జ. **బౌద్ధం**
4. 'అమరావతి' దేనికి ప్రసిద్ధి? (1994,గ్రూప్ 1)
జ. **బౌద్ధశిల్పం**
5. 'నహపాణుడిని' ఓడించిన శాతవాహన రాజు? (1994, గ్రూప్1)
జ. **గౌతమీపుత్రశాతకర్ణి**
6. 'సింహాసన ద్వాత్రింశిక' రచయిత? జ. **కొరవిగోపరాజు**
7. 'నిగమాలు' (వర్తక శ్రేణులు) ముఖ్యాధి పతిని శాతవాహనుల కాలంలో ఏమని పిలిచేవారు?
జ. **సార్థవాహనుడు**
8. ఓడముద్రలున్న నాణేలను ముద్రించిన శాతవాహనరాజు? జ. **యజ్ఞశ్రీశాతకర్ణి**
9. ఆంధ్రులు 'విశ్వామిత్ర సంతతి వారని' పేర్కొన్న బ్రాహ్మణం? జ. **ఐతరేయ**
10. సంస్కృత భాషలో వేయించిన మొదటి శాసనం ఎక్కడ లభించింది? జ. **గిర్నార్**
11. 'గాధాసప్తశతి' ప్రాకృత పదాల్లో ప్రధానాంశం? (సివిల్స్ ప్రిలిమ్స్-2002)
జ. **శృంగార పదాల వివరణ**
12. 'కుబేరకుడి' పేరు ఏ శాసనంలో ఉంది?
జ. **భట్టిప్రోలు**
13. 'త్రిసముద్రాధిపతి'గా పేరు పొందిన పాలకుడు? జ. **గౌతమీపుత్రశాతకర్ణి**
14. ఆంధ్రప్రదేశ్‌లోని బేతంచర్ల దేనికి ప్రసిద్ధి? జ. **ప్రాక్‌చరిత్రనాటి గుహలు**
15. మీనాండర్ లేదా మిళిందుడు ఏ విదేశీ వంశానికి చెందినవాడు? జ. **ఇండోగ్రీక్**
16. 'దక్షిణాపథపతిని' ప్రకటించుకున్న శాత వాహన రాజు? జ. **శ్రీ శాతకర్ణి I**
17. శాతవాహనులు తమ నాణేలను ఏ లోహం తో ఎక్కువగా ముద్రించారు? జ.**సీసం**
18. 'సమయసారం' అనే గ్రంథాన్ని రచించిన జైనతాత్వికుడు? (గ్రూప్2, 2008)
జ. **కుంద కుందాచార్యుడు**
19. మ్యాకదోని శాసనంలో పేర్కొన్న 'గుల్మిక' అనే పదానికి అర్థం? జ. **గ్రామ పెద్ద**
20. శాతవాహన పరిపాలనా స్థాపకుడు? జ. **శ్రీముఖుడు**

21. రుషభదత్తుని నాసిక్ శాసనాన్ని అనుసరిం చి శాతవాహనుల కాలంలో వడ్డీ రేటు ఎంత ఉండేది?

**జ. 12 శాతం**

22. శాతవాహనులు పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని 'ఆహారాలుగా' (రాష్ట్రా లు)గా విభజించారు. వీటి అధికారులను ఏమని పిలిచేవారు? **జ.అమాత్యులు**

23. శాతవాహనుల కాలంలో కుటుంబ పెద్దలు? **జ. గహపతులు**

24. గౌతమీబాలశ్రీ తన నాసిక్ శాసనాన్ని ఎవరి పాలనాకాలంలో వేయించింది?

**జ. గౌతమీపుత్రశాతకర్ణి**

25. పశ్చిమ క్షాత్రపు గొప్పరాజైన 'నహపా ణుని' రాజధాని? **జ.మిన్నగార**

26. గౌతమీపుత్రశాతకర్ణి విజయాలను తెలిపే శాసనం ఎక్కడుంది? **జ. నాసిక్**

27. శాతవాహనులు ఆంధ్రులు కారనీ, ఆంధ్రులకు భృత్యులనీ వాదించిన పండితుడు?

**జ. ఆర్.జి.భండార్కర్**

28. శాతవాహనరాజులు తమ వ్యక్తిగత నామాలకు మాతృగోత్ర నామాలను ముం దు చేర్చి చెప్పుకునే పద్ధతి ఎవరి కాలంలో ప్రారంభమైంది? **జ. గౌతమీపుత్ర శాతకర్ణి**

29. నాగార్జున కొండలో ఏ శాతవాహనరాజు 'పారావతమహావిహారాన్ని' నిర్మించాడు?

**జ. యజ్ఞశ్రీ శాతకర్ణి**

30. పైశాచిక భాషలో బృహత్కథను ఎవరు రచించారు? **జ.గుణాఢ్యుడు**

31. శాతవాహనుల కాలంలో 'సామంత రాజ్యపాలకులను ఏమని పిలిచేవారు?

**జ. మహాభోజులు, మహారథిలు**

32. 'కాతంత్ర వ్యాకరణ' గ్రంథ రచయిత?

**జ. సర్వవర్మన్**

33. 'సత్తసాయి' లేదా 'సప్తశతక' పాకృత భాషలో సంకలనం చేసిన శాతవా హనరాజు? **జ. హాలుడు**

34. శకులు, యవనులు, పార్థియన్లను 'గౌతమీ పుత్రశాతకర్ణి ఓడించినట్లు పేర్కొన్న శాసనం?

**జ. గౌతమీ బాలశ్రీ వేయించిన నాసిక్**

35. 'పైథాన్ (లేదా) ప్రతిష్ఠానపురం' ఏ శాత వాహనుల కాలంలో ముఖ్య పట్టణంగా ఉంది?

**జ. వాసిష్ఠీ పుత్ర శ్రీ పులమావి**

36. ఆర్యసంస్కృతిని దక్షిణ భారతదేశానికి తీసుకువచ్చిన వారు? **జ. అగస్త్యుడు**

37. 'హాతీగుంఫాశాసనం' ఏ రాజుకు సం బంధించింది? **జ.చేదిరాజు-ఖారవేలుడు**

38. శాతవాహనుల పాలనా కాలంలో 'నిగమ సభలు' ఏ పరిపాలనను నిర్వహించేవి?

**జ. నగరములు**

39. పరిపాలనా క్రమం ఆధారంగా ఆంధ్ర ప్రాంతాన్ని పాలించిన రాజవంశాలు?

**జ. ఇక్ష్వాకులు,బృహత్పలాయనులు, శాలంకాయనులు,విష్ణుకుండినులు**

40. 'అమృతమ్ ప్రాకృత కావ్యమ్' అని ఏ యుగాన్ని పేర్కొంటారు? **జ. శాతవాహన**

41. ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన తొలి రాజవంశం? **జ.శాతవాహన**

42. మహాయాన బౌద్ధానికి చెందిన 'సూత్రా  లంకార' గ్రంథ రచయిత? **జ. అసంగుడు**

43. 'మహామేఘనాథుడు' కళింగాధిపతి, కళింగ చక్రవర్తి అనే బిరుదున్న రాజు?

జ. **ఖారవేలుడు**

44. 'కథా సరిత్సాగర' గ్రంథ రచయిత?

జ. **సోమదేవుడు**

45. ఏ విదేశీ రాజు మొట్టమొదట సంస్కృత భాషలో శాసనం వేయించాడు?

జ. **మొదటి రుద్రదామనుడు**

46. ఇటీవల కాలంలో ఆంధ్రదేశంలో శాత వాహన రాజ్యస్థాపకుడు 'శ్రీముఖుని' నాణేలు ఏ జిల్లాలో లభించాయి?

జ. **కరీంనగర్ జిల్లా – 'కోటి లింగాల'**

47. భాగవత మతాన్ని ఆచరించిన గ్రీకురాజు?

జ. **హెలియోడోరస్**

48. విజయసూచకంగా గౌతమీపుత్ర శాతకర్ణి  ఏ  రాజు నాణేలపై తన ముద్రలు తిరిగి ముద్రించాడు?

జ. **నహపాణుని**

49. శాతవాహనుల 'రాజభాష', ప్రజలభాష?

జ. **ప్రాకృతం**

50. శాతవాహనుల'రాజధానులు'వరుసగా?

జ. **శ్రీకాకుళం (కృష్ణా జిల్లా)**
**ప్రతిష్ఠానపురం (పైఠాన్) మహారాష్ట్ర**
**ధాన్యకటకం అమరావతి (ఆంధ్ర)**

51. మహాయాన సిద్ధాంతకర్త ఆచార్య నాగా ర్జునుడు సుహృల్లేఖ, రసరత్నాకరం, ద్వాదశనికాయ, మూల మాధ్యమికవాద వంటి గ్రంథాలు ఏ భాషలో రచించాడు?

జ. **సంస్కృతం**

52. పార్థియన్ల జన్మస్థానమేది? వారిలో ప్రముఖ రాజెవరు?

జ. **ఇరాన్, గొండోఫెర్నిస్**

SAKSHI